క్లుప్తంగా

అభిమాని రక్తంతో ఎమ్మెల్యే చిత్రపటం బహూకరణ



ఎమ్మెల్యేకు చిత్రపటం అందిస్తున్న వినయ్

మల్యాల: మండల కేంద్రానికి కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు కటుకం వినయ్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై అభిమానంతో తన రక్తంతో ఎమ్మెల్యే చిత్రాన్ని గీయించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు రక్తంతో గీసిన చిత్ర పటాన్ని అందజేశారు. కార్యక్రమంలో కటుకం వినయ్, ముత్యం శంకర్, కోరెపు వేంకటేశం, కిషన్ రెడ్డి, లక్ష్మణాచారి పాల్గొన్నారు.

చెరువు కబ్జాదారులపై ఫిర్యాదు



ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న గంగపుత్రులు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం మోతె ఊర చెరువు ముంపు ప్రాంతాన్ని మట్టితో చదును చేస్తూ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిని శుక్రవారం గ్రామానికి చెందిన గంగపుత్రులు అడ్డుకుని మట్టిని తీసుకువస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. గత కొద్దికాలంగా చెరువు ముంపు ప్రాంతాన్ని కొందరు ట్రాక్టర్ల సహాయంతో మట్టి తీసుకువచ్చి ముంపు ప్రాంతాన్ని చదును చేస్తూ కబ్జాకు పాల్పడుతున్నారని గంగపుత్ర సంఘం నాయకులు ఆర్డీవో మధుసూదన్‌కు వినతిపత్రం సమర్పించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మోతె గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఆర్ముల్ల శంకర్, మాజీ ఎంపీటీసీ రొక్కం రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సురకంటి స్వప్న, గంగపుత్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.

బోగేశ్వర ఆలయం సందర్శన

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లి గ్రామ శివారులోని బోగేశ్వర ఆలయాన్ని పురావస్తు శాఖ అధికారులు శుక్రవారం సందర్శించారు. ఆలయాన్ని పరిశీలించి పరిసర ప్రాంతాల్లో తిరిగి ఆలయం చరిత్రను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు స్వామి, వీడీసీ అధ్యక్షుడు మిట్టపెల్లి జైపాల్ రెడ్డి, ప్రతినిధులు రంగు గంగారాం, తోట గంగారెడ్డి, మోహన్‌రెడ్డి, రాజారెడ్డిపాల్గొన్నారు.

ఆర్థికసాయం

మల్లాపూర్ : బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన నిరుపేదరాలు కారత్ అనిత(49) కుటుంబానికి శుక్రవారం రాఖీ పటేల్ సేవాసమితి ఆధ్వర్యంలో మిత్ర బృందం రూ.6వేల ఆర్థికసాయం అందించారు.తమ మిత్రుడు ముత్యాల రాకేష్(రాఖీ) క్యాన్సర్‌తో గతేడాది మృతి చెందగా, ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా బాధిత కుటుంబానికి రాఖీ పటేల్ సేవాసమితి ఆధ్వర్యంలో సాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కనుక సంజీవ్, లవంగ శివకుమార్, ఇల్లెందుల మనోజ్, కనుక రాకేశ్, సంద వెంకటేశ్, పాల్గొన్నారు.

రేపు సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండలో ఈనెల 3న సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉందని, అభిమానులు తరలిరావాలని స్థానిక నాయకులు కోరారు. ఈ మేరకు మండలంలోని గోధూర్, కొండాపూర్, డబ్బా గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు.

ఉద్యోగం పేరుతో మోసం

• నిందితుడి అరెస్టు

గొల్లపల్లి: ఉద్యోగం ఇప్పిస్తానని ఆన్‌లైన్‌లో డబ్బులు పంపించమని చెప్పి మోసం చేసిన వ్యక్తిని గొల్లపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై సతీశ్ వివరాల ప్రకారం.. శంకర్‌రావుపేట గ్రామానికి చెందిన ఓ మహిళకు ఐదు నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి పెద్ద కంపెనీలో పార్ట్‌టైం జాబ్ ఇప్పిస్తానని నమ్మించాడు. నమ్మిన మహిళ పలు దఫాలుగా రూ.3,19,000 పంపించింది. ఉద్యోగం రాక పోవడంతో మోసపోయానని గ్రహించి ఆగస్టు 6న గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిందుతుడి కాల్‌డేటా ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా నిమ్మిణపల్లికి చెందిన పాచిపాల గౌరి శంకర్‌గా గుర్తించారు. అతడ్ని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్ చేశారు.

కుట్టుమిషన్ల పంపిణీ

జగిత్యాల: వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన నిరుపేద మహిళలకు ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన జిల్లెల్ల కిరణ్‌కుమార్ రూ.50 వేల విలువ గల మిషన్లను అందజేశారు. కార్యక్రమంలో ఆవాసం అధ్యక్షుడు జిడ్డె పురుషోత్తం, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

ఘనంగా దీపావళి వేడుకలు

జగిత్యాలరూరల్: దీపావళి పండగను పురస్కరించుకుని గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా దీపావళి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీపూర్‌లోని వేంకటేశ్వర ఆలయం, పొలాసలోని సహస్ర లింగాల దేవాలయం, పొలాస్తేశ్వరస్వామి ఆలయం, చిన్నగట్టు ఆంజనేయస్వామి, పొరండ్ల రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం టపాసులు పేలుస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ వేడుకలు నిర్వహించారు.

పెగడపల్లి:మండలంలో గురువారం జరిగిన దీపావళి పండుగ శోభతో పల్లెలన్నీ కళకళలాడాయి. ఇళ్లలో కేదారీశ్వర వ్రతాలు, దుకాణాల్లో ధనలక్ష్మీపూజలు నిర్వహించారు. సాయంత్రం చిన్నా, పెద్దలు కలిసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

కొండగట్టు: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో దీపావళి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.



ఇబ్రహీంపట్నంలో చిన్నారుల దీపావళి సంబరాలు



మల్లాపూర్ ఆలయంలో దీపాలంకరణ

మల్యాల: మండలంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి లక్ష్మీ పూజలు నిర్వహించారు. చిన్నారులు, యువకులు, టపాసులు పేల్చి, దీపావళి వేడుకలను సంబురంగా నిర్వహించుకున్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు అన్నిగ్రామాల్లో గురువారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్యంగా వ్యాపార, కిరాణ, ఇతర దుకాణాల నిర్వాహకులు అర్చకులతో లక్ష్మీ పూజలు నిర్వహించారు. యువకులు, చిన్నారులు బాణసంచాను కాలుస్తూ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పండుగను ప్రజలు నిర్వహించుకున్నారు. వ్యాపారస్తులు లక్ష్మీపూజలు చేశారు. బాణాసంచాలను పేల్చి దీపావళి సంబరాలు జరిపారు.

సర్వే వివరాలు పక్కాగా నమోదు చేయాలి



చౌలమద్దిలో సర్వే స్టిక్కర్ వేస్తున్న అధికారులు



మల్లాపూర్‌లో సర్వే పర్యవేక్షిస్తున్న ఆర్డీవో

మల్లాపూర్: ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు సిరిపూర్, రాఘవపేట గ్రామాలలో ఆయన పర్యాటించి సమగ్ర కుటుంబ సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ యజమాని కలిసి ఇంట్లో వారి వివరాలు తెలుసుకుని నమోదు చేయాలన్నారు. అనంతరం ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీర్‌సింగ్, ఆర్ఐ, సురేష్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ప్రతీ ఇంటికి సర్వే స్టిక్కర్లను అతికించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, కార్యదర్శి రామకృష్ణ, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

వెల్గటూర్ : ఈ నెల ఆరో తేదీ నుంచి జరగనున్న సమగ్ర కుటుంబ సర్వే ఏర్పాట్లను మండల తహసీల్దార్ శేఖర్ పర్యవేక్షించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు చేశారు. సర్వే లో పాల్గొనే ఎన్యుమరేటర్లు పూర్తి అవగాహనతో తగు జాగ్రత్తలు వహించి సర్వే చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హాఫీజ్, సర్వే సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్: ప్రజల జీవనస్థితి,ఇతర పరిస్థితులను అంచనా వేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతున్నట్లు మెట్‌పల్లి ఎంఈవో చంద్రశేఖర్ అన్నారు. మెట్‌పల్లి మండలం చౌలమద్దిలో శుక్రవారం సర్వేలో పాల్గొని మాట్లాడారు. సర్వేలో వివరాల నమోదును పారదర్శకంగా చేపట్టాలని,వివరాలు నమోదు పూర్తయిన ఇంటికి తప్పనిసరిగా స్టిక్కర్లను వేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి రవి, ఎన్యూమరేటర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని గ్రామాల్లో ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను అధికారులు శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని చింతకుంట, భూషణరావుపేట గ్రామాల్లో ఎంపీడీవో శంకర్ సర్వే తీరును పరిశీలించారు. ఎన్యూమరేటర్లు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట కార్యదర్శి ఎం.డీ గఫూర్, సిబ్బంది ఉన్నారు.

కోరుట్ల: పట్టణంలోని 13 వ వార్డులో ఇంటింటి సర్వేను అధికారులు ప్రారంభించారు.అందులో భాగంగా శుక్రవారం వార్డులోని ఇండ్లకు స్టిక్కర్లు అతికించారు.సర్వే పనులను ఆర్డీవో జీవాకర్ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత, తహసీల్దార్ కిషన్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఆర్ఐ రాజేందర్ రావు పాల్గొన్నారు.

సారంగాపూర్: సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా జరగాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెంబట్ల గ్రామంలో ఎన్యూమరేటర్ బ్లాకుల వారిగా సర్వే నిర్వహించగా, ప్రతి ఇంటికి సర్వే స్టిక్కర్లను అతికించాలని సర్వే నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు, కారొబార్ ఉన్నారు.

బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న అడ్లూరి, జీవన్‌రెడ్డి

జగిత్యాలటౌన్: బీసీలకు విద్యా,ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగ బద్ధంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బీసీలకు రిజర్వేషన్ అమలుపై వినతిపత్రం అందజేశారు. బీసీలకు చట్టసభల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, పలువురు బీసీ నాయకులు బీసీ కమిషన్ చైర్మన్‌ను నిరంజన్‌ను వినతి పత్రం అందించారు.

జగిత్యాల: బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కరీంనగర్‌లో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు. బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

రాయికల్: బీసీ కుల గణన బహిరంగ విచారణలో భాగంగా శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇందూరి గంగాధర్, గైని లచ్చన్న, శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్, ఆలిపిరెడ్డి, లచ్చయ్య, సురేశ్ పాల్గొన్నారు.

కథలాపూర్: ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 52 శాతంకు పెంచాలన్నారు. బీసీ కమిషన్ ముందు 32 అంశాలను ఉంచినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో బీసీ కమిషన్‌కు వినతిపత్రం ఇచ్చారు.

నిధులు మంజూరు చేయాలని విప్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ధర్మపురి: పాఠశాలలో సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని ఉపాధ్యాయులు శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని మగ్గిడి గురుకుల పాఠశాలలో తాగు నీరు, తరగతి గదులు, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని, వాటి సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కోరారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి



టెన్నిస్ విజేతలతో డీఎస్పీ రఘుచందర్

జగిత్యాలటౌన్: గెలుపోటములను సమానంగా తీసుకోవాలని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్లబ్‌లో ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ -14, 17 పోటీలు ఉత్సాహంగా జరిగాయి. టేబుల్ టెన్నిస్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీఎస్పీ రఘుచందర్ పతకాలు అందించారు. పీఈడీలు, పీఈటీలకు మెమెంటోలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఆటల్లో ఆరోగ్యవంతమైన పోటీ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి లక్షీరాంనాయక్, సీనియర్ జర్నలిస్ట్ రంగారావు, పెటా జిల్లా అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్, కార్యదర్శి అశోక్, మరిపల్లి శ్రీనివాస్, జమునారాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే



సీఎంను కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచడం వల్ల మంత్రి సీతక్కతో కలిసి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

సీఎంకు కృతజ్ఞతలు

నియోజకవర్గ పరిధిలో ఎస్టీ తండాల్లో బీటీ రోడ్డుపనులకు రూ.1.66 కోట్లు, ఎస్టీ తండాల్లో పాఠశాలల అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.1.02 కోట్లు, జిల్లా కేంద్రంలో గిరిజన భవన్‌కు రూ.5 లక్షల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తెలిపారు. నియోజకవర్గానికి నిధులు కేటాయించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని జ్యోతి స్కూల్‌కు చెందిన విద్యార్థిని సంజన ఎస్జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి అండర్ - 17 బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈనెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా కేశసముద్రంలో జరిగే పోటీల్లో పాల్గొననుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు అభినందించారు.

జగిత్యాల: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్- 17 బాస్కెట్‌బాల్ పోటీలకు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థి అభిలాష్ ఎంపికయ్యారు. ఈనెల 2 నుంచి 4 వరకు మహబూబాబాద్ జిల్లా కేశసముద్రంలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రామానుజం, బోనగిరి దేవయ్య విద్యార్థికి ప్రోత్సాహకంగా ఖర్చులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, ఉమారాణి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు వల్లంపల్లి పాఠశాల విద్యార్థినులు

మేడిపల్లి: హైదారాబాద్‌లో నవంబర్ 3 నుంచి 5 తేదీ వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి అండర్-14 ఖోఖో పోటీలకు వల్లంపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థినులు నల్లపు మహివర్షిని, నల్లపు అనుష్టవి ఎంపికయ్యారని హెచ్‌ఎం ఆకుల లక్ష్మి, పీఈటీ మారంపెల్లీ లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

ఉమ్మడి జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థి



అనూష

రాయికల్: మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన అనూష అండర్-17 షాట్‌పుట్ పోటీల్లో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ కృష్ణప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈనెల 4న కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాల పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థినిని హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

కథలాపూర్: మండల పోలీస్ స్టేషన్‌ను మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు శుక్రవారం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని అన్ని విభాగాలను పరిశీలించారు. నెలల వారీగా పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న సిబ్బంది క్వార్టర్స్‌ను తనిఖీ చేసి వసతుల గురించి ఆరా తీశారు. ఆయన వెంట కోరుట్ల సీఐ సురేశ్‌బాబు, ఎస్సై నవీన్‌కుమార్ ఉన్నారు.

మెట్‌పల్లిలో ఆవుల బీభత్సం, ఇద్దరికి గాయాలు

మెట్‌పల్లి: పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఆవులు బీభత్సం సృష్టించాయి.గురువారం రహదారిపై వెళ్తున్న ఆవులు ఉన్నట్టుండి ఒక్కసారిగా కుస్తీకి దిగాయి.దీంతో ఇదే సమయంలో ఆ రహదారి గుండా వెళ్తున్న ద్విచక్రవాహన దారులకు తగలడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. కొద్ది నిమిషాల పాటు రెండు ఆవులు మధ్య కుస్తీ జరగడంతో ఆ ప్రాంత వాసులు భయాందోళనకు గురయ్యారు.

టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా నాగరాజు

కథలాపూర్: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) కథలాపూర్ మండల అధ్యక్షుడిగా అంబారిపేట జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు ఇస్లావత్ నాగరాజు ఎన్నికయ్యారు. శుక్రవారం కథలాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో ప్రత్యేక సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, శ్రీనివాసస్వామి, ప్రధాన కార్యదర్శిగా మిట్టపెల్లి రాజశేఖర్, జిల్లా కౌన్సిలర్లుగా కొలువూరి కిషన్‌రావు, ఎక్కలదేవి రవి, పిన్నంశెట్టి శివరంజని, రాజేందర్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా కృష్ణసాయి, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారని ప్రతినిధులు పేర్కొన్నారు. ఎన్నికలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలుగూరి కిషన్‌రావు, నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎస్సైకి శ్రీదుర్గ సేవా సమితి సభ్యుల సన్మానం

జగిత్యాలరూరల్: జగిత్యాల పట్టణ శివారులోని టీఆర్‌నగర్‌లో శ్రీదుర్గ సేవా సమితి సభ్యులు దీపావళి పండగను పురస్కరించుకుని గురువారం రూరల్ ఎస్సై సదాకర్‌ను సన్మానించారు.

బ్రాస్‌లెట్ అప్పగింత

రాయికల్: పట్టణానికి చెందిన గంట్యాల ప్రవీణ్‌కు చెందిన రెండు తులాల బంగారు బ్రాస్‌లెట్ శుక్రవారం శివాలయం పరిసర ప్రాంతంలో పోగొట్టుకున్నాడు. వాసం ప్రసాద్‌కు బ్రాస్‌లెట్ దొరుకగా, నిజాయితీతో గంట్యాల ప్రవీణ్‌కు ఫోన్ చేసి అందజేశారు. ఈ సందర్భంగా వాసం ప్రసాద్‌ను హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, పలువురు భక్తులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట సబ్ స్టేషన్ పరిధిలోని తిప్పన్నపేట, పెర్కపల్లి, గోపాల్‌రావుపేట, హైదర్‌పల్లి గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పొలాస ఏఈ సుందర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠశాలలో యువకుల శ్రమదానం

సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల పరిసరాలు పిచ్చిమొక్కలు, పేరుకుపోయి ఉండడంతో ఉండడంతో శుక్రవారం గ్రామానికి చెందిన ఎనుమట్ల హరీశ్ ఆధ్వర్యంలో శ్రమదానంతో పాటు,తన సొంత ఖర్చులతో ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ విషయం తెలుసుకున్న హరీశ్ అతని స్నేహితులతో కలిసి శ్రమదానం చేసి పాఠశాలను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో అప్పాల జలేందర్, పూదూరి సతీశ్, పూదూరి రవి, గంగరవి , కలమడుగు రమేశ్, రాకేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో కార్తీక మాసం పూజలు



కరెన్సీ నోట్లతో స్వామి వారికి అలంకరణ

పెగడపల్లి: మండల కేంద్రంలోని రాజన్న ఆలయంలో కార్తీక మాసం పూజలు శుక్రవారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారి మండపాన్ని కరెన్సీ నోట్లతో అలంకరించి ఆలయ అర్చకులు గుండి వినయ్‌శర్మ ఆధ్వర్యంలో అభిషేకం, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి



రాయికల్‌లో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాయికల్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం యూత్,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్, హన్మాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్: ప్రజా సేవలో నాయకులందరికీ స్ఫూర్తి ప్రదాత దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అని కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతిరెడ్డి అన్నారు. గురువారం మల్లాపూర్ భరతమాత కూడలి వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీకి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, మార్కెట్ కమిటి చైర్మన్ అంతడపుల పుష్పలత నర్సయ్య, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

మల్యాల: ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగామండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు.కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ గౌడ్, మ్యాక లక్ష్మణ్, పాల్గొన్నారు.

కథలాపూర్: మండలకేంద్రంలో గురువారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. దేశానికి ఆమె అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు.. పంటలు కాపాడారు



ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామ శివారుల్లో పది రోజులుగా చేతికి వచ్చిన పొలాలకు గోదావరి తీరం వెంట ఏర్పాటు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల కోసం ఏర్పాటు చేసిన 400 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. దీనితో గింజదశలో ఉన్న వరి పొలాలకు సాగునీరు అందకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు ఈ విషయంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. స్పందించిన ఆయన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు లేఖ రాస్తూ, ఫోన్‌లో సమస్యను వివరించారు. స్పందించిన ఎన్పీడీసీఎల్ అధికారులు 400 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. పనుల వద్ద ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి క్షేత్రస్థాయిలో ఉండి ట్రాన్స్‌ఫార్మర్ బిగించేవరకు అక్కడే ఉండి పొలాలకు లిఫ్ట్ పథకాల మోటార్లు రన్ చేయించి, నీటిని అందించడంతో ఆయా రైతులు ఎమ్మెల్సీకి, కలెక్టర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



నివాళి అర్పిస్తున్న పద్మశాలీ సంఘ నాయకులు

రాయికల్: స్వాతంత్ర్య సమయరయోధుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతి జాతీయ ఐక్య దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని పద్మశాలీసంఘం సభ్యులు, మండలం రామాజీపేట గ్రామంలోని సర్దార్ వల్లబాయ్ పటేల్ యూత్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమాల్లో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం,యువజన సంఘు అధ్యక్షుడు సామల్ల సతీష్, పోపా అధ్యక్షుడు ఎలిగేటి రాజ్‌కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని సిరికొండలో దేశ తొలి ఉప ప్రధాని సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు బీజేపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాంధారి శ్రీనివాస్, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, రాకేశ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.